తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం 28 జూన్ 2026 | పేజీలు : 8

Follow :


## కార్తెలు దాటిపోతున్న కానరాని వర్షాలు



**ముస్తాబాద్ జూన్ 27( జనంసాక్షి)**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా వరుణుడు కరుణించకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో పడ్డారు. రోహిణి, మృగశిర కార్తెలు ముగిసి ఆరుద్ర కార్తె కూడా దాటిపోతున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు.దీంతో ఖరీఫ్ సాగుపై రైతుల్లో అనుమానాలు మొదలయ్యాయి.మొలకెత్తని పత్తి, మొక్కజొన్న విత్తనాలు.జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులు వర్షం కోసం ఎదురుచూస్తూ ముందస్తుగా పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేశారు. ఆశగా దుక్కులు దున్ని విత్తనాలు చల్లినా చినుకు జాడ లేకపోవడంతో నేలలో విత్తనాలు అలాగే ఉండిపోయాయి. భూమిలో తేమ లేక దుక్కులు ఎండిపోయి నెర్రెలు వారుతున్నాయి. దీంతో వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడి మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందేమోనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇతర పంటలపై అనాసక్తి.వర్షాలు ఆలస్యమవుతుండడంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. తక్కువ నీటితో పండే కంది, మొక్కజొన్న, ఆముదం, జొన్న, పత్తి వంటి పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేయాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే పత్తి, మొక్కజొన్నకు ఎకరానికి రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు మళ్లీ వేరే పంటలు వేయడానికి జంకుతున్నారు. రెండోసారి విత్తనాలు, ఎరువులు కొనాలంటే పెట్టుబడి రెట్టింపు అవుతుందని, అప్పులు పెరిగిపోతాయని భయపడుతున్నారు. దిగుబడి వస్తుందో లేదోననే అనుమానంతో ప్రత్యామ్నాయ పంటల జోలికి వెళ్లడం లేదు.జిల్లాలో తగ్గిన వర్షపాతం.జిల్లాలో వర్షాకాలం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 108 మి.మీ. నమోదు కావాల్సి ఉండగా, కేవలం 81 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదైంది. అంటే సాధారణం కంటే 25% వర్షపాతం తక్కువగా కురిసింది. జూన్ నెలలోనే ఈ లోటు ఏర్పడటంతో ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. చెరువులు, కుంటలు, బోర్లలో నీటిమట్టం పడిపోవడంతో వరి నాట్లకు కూడా నీరు అందడం లేదు.



## కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి స్పేస్ ల్యాబ్‌ను ప్రారంభించిన పారమిత హెరిటేజ్ పాఠశాల

**కరీంనగర్ బ్యూరో, జూన్ 27 (జనంసాక్షి) :**

పాఠశాల విద్యా రంగంలో ఒక సరికొత్త మైలురాయిని అధిగమిస్తూ, స్థానిక నగరంలోని కరీంనగర్, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల శనివారం రోజు అత్యాధునిక 'పారమిత స్పేస్ ల్యాబ్'ను ప్రారంభించింది. పాఠశాల స్థాయిలో అంతరిక్ష విద్యను (స్పేస్ ఎడ్యుకేషన్) పరిచయం చేసిన మొట్టమొదటి విద్యాసంస్థగా పారమిత హెరిటేజ్ పాఠశాల కరీంనగర్ జిల్లాలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ల్యాబ్ ప్రారంభం విద్యార్థులలో భవిష్యత్తుకు అవసరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి, ప్రయోగాత్మక అభ్యాసాన్ని అందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. విద్యార్థులలో చిన్న వయస్సు నుంచే ఉత్సుకతను రేకెత్తించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ఈ స్పేస్ ల్యాబ్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. యాక్టివిటీ–బేస్డ్, ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు అంతరిక్ష శాస్త్రం, ఖగోళ శాస్త్రం, శాటిలైట్ టెక్నాలజీ, రాకెట్రీ, రోబోటిక్స్, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన అంశాలపై పట్టు సాధిస్తారు. ఇది అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలపై వారికి లోతైన అవగాహనను కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు మాట్లాడుతూ, "అంతరిక్ష విద్య అంటే కేవలం గ్రహాలు, నక్షత్రాల గురించి చదువుకోవడం మాత్రమే కాదు, ఇది విద్యార్థులు పెద్ద కలలు కనేలా, శాస్త్రీయంగా ఆలోచించేలా, రేపటి భవిష్యత్తు ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా ప్రేరేపిస్తుంది. ఇది ఏరోస్పేస్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఖగోళ శాస్త్రం, ఆస్ట్రోఫిజిక్స్ వంటి అనేక అత్యాధునిక రంగాలలో వైవిధ్యమైన కెరీర్ అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని అన్నారు.పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రిన్సిపాల్ పి. గోపికృష్ణ మాట్లాడుతూ... విద్యా రంగంలో అత్యుత్తమ ప్రమాణాల కోసం నిరంతరం కృషి చేస్తూ, ఈ అద్భుతమైన ల్యాబ్ ఏర్పాటుకు కారణమైన దార్శనిక చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పారమిత స్పేస్ ల్యాబ్ స్థాపన అనేది విద్యార్థులకు ప్రపంచ స్థాయి అభ్యాస అవకాశాలను అందించడానికి, ఆవిష్కరణల ద్వారా వారిని భవిష్యత్తుకు సిద్ధం చేయడానికి మా సంస్థ కట్టుబడి ఉందనే విషయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ పారమిత స్పేస్ ల్యాబ్ ప్రారంభంతో, పారమిత హెరిటేజ్ పాఠశాల వినూత్న విద్యా విధానంలో మరోసారి తన అగ్రగామి స్థానాన్ని చాటుకుంది. విద్యార్థుల జిజ్ఞాసకు ఆవిష్కరణలు తోడయ్యేలా ఒక గొప్ప వాతావరణాన్ని సృష్టిస్తూ.. రేపటి తరం శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, అంతరిక్ష పరిశోధకులుగా వారు ఎదగడానికి పారమిత హెరిటేజ్ పాఠశాల స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ

## అపరిశుభ్రత వాతావరణంలో మాంసం విక్రయిస్తే చర్యలు..

### రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని, జనంసాక్షి:**

అపరిశుభ్ర వాతావరణంలో మాంసనీ విక్రయాలు జరిపితే లైసెన్సు రద్దు చేస్తామని , మార్కెట్ నుండి ఖాళీ చేయిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 39 వ డివిజన్ శివాజీ నగర్ లోని కూరగాయల మార్కెట్ ను డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ తిప్పారపు మానస తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాంసం దుకాణాల వద్ద నెలకొన్న అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ వాహనాలకు చెత్త ఇవ్వకుండా పురుగులు పట్టే దాకా నిలువ ఉంచడం , మాంసం వ్యర్థాలను కాలువలో పడవేయడం గమనించి ఇక ముందు ఇలా జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విక్రయదారులను హెచ్చరించారు. పశు వధశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలడానికి అవకాశం ఎక్కువగా ఉన్న పరిస్థితులలో అపరిశుభ్ర పరిస్థితులలో విక్రయాలు జరపడం వలన ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. అందమైన, పరిశుభ్రమైన మార్కెట్ రూపొందించడానికి ఎం ఎల్ ఎ సుమారు నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్తుంటే మరో ప్రక్క దుర్గంధపు వాసనతో కనీసం నిలబడలేని విధంగా మార్కెట్ ను విక్రయాదరులు అస్తవ్యస్తంగా తయారు చేయడం సరికాదని అన్నారు. కాగా ఈ సందర్భంగా దుకాణాల ముందుం ఉన్న చెత్త , రాళ్ళు , ప్లాస్టిక్ కవర్లు , తెరలు , పరదాలు , జాలీలు , శిధిలావస్థ లో ఉన్న వస్తువులన్నీటినీ తొలగింపజేశారు. నీడ కోసం ఒక క్రమ పద్ధతిలో తాత్కాలికంగా రేకులు వేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. చిన్న కాలువలతో పాటు పెద్ద కాలువలో పూడిక తొలగించారు. పిచ్చి చెట్లు , శిధిలాల మట్టి తొలగించారు. ఫుట్ పాత్ కు ఆనుకొని ఉన్న మట్టిని కూడా తొలగించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తే జరిమానా విధించాలని ఆదేశించారు. చెత్త బయట పడవేస్తే పరిమాణాన్ని బట్టి జరిమానా వసూలు చేయాలని ఆదేశించారు. కూరగాయల వ్యర్థాలను మార్కెట్ లోనే రీ సైకిలింగ్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ ప్రక్కన 40 అడుగులకు తగ్గకుండా కొత్త రోడ్డు నిర్మించాలని



ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. కాగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆద్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న మునిసిపల్ సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేశారు . లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో నిరంతరం కొనసాగుతున్న అల్పాహార వితరణ కార్యక్రమం శనివారం నాటికి వెయ్యి రోజులకు చేటడం పట్ల నిర్వాహకులను మేయర్ అభినందించారు . నిర్వాహకులు తానిపర్తి విజయ లక్ష్మి గోపాల రావు , బంక రామస్వామి , రాజేందర్ , తిలక్ చక్రవర్తి , నాయకులు తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు ఓటు హక్కు కల్పించడమే సర్ ఉద్దేశం

**చొప్పదండి, జూన్ 27(జనంసాక్షి):**

గ్రామాలలో మరణించిన, వలస వెళ్లిన, డూప్లికేట్ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (సర్) యొక్క ముఖ్య ఉద్దేశం అని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. మండలంలోని కొలిమికుంట లో చేపట్టిన డోర్ టు డోర్ సర్వేను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ఇంటికి వచ్చిన అధికారులకు వివరాలు ,ఫోటో, ఓటర్ నమోదు ఫారాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయాలని తాసిల్దార్ నవీన్ కుమార్ కి ఆదేశించారు. సర్వే చేపట్టడానికి వచ్చిన బిఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఆమె వెంట తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి, గిర్దావరి త్రిపాల్ సింగ్, బూత్ లెవెల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి స్పేస్ ల్యాబ్‌ను ప్రారంభించిన పారమిత హెరిటేజ్ పాఠశాల

**కరీంనగర్ బ్యూరో, జూన్ 27 (జనంసాక్షి) :** పాఠశాల విద్యా రంగంలో ఒక సరికొత్త మైలురాయిని అధిగమిస్తూ, స్థానిక నగరంలోని కరీంనగర్, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల శనివారం రోజు అత్యాధునిక 'పారమిత స్పేస్ ల్యాబ్'ను ప్రారంభించింది. పాఠశాల స్థాయిలో అంతరిక్ష విద్యను (స్పేస్ ఎడ్యుకేషన్) పరిచయం చేసిన మొట్టమొదటి విద్యాసంస్థగా పారమిత హెరిటేజ్ పాఠశాల కరీంనగర్ జిల్లాలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ల్యాబ్ ప్రారంభం విద్యార్థులలో భవిష్యత్తుకు అవసరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి, ప్రయోగాత్మక అభ్యాసాన్ని అందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. విద్యార్థులలో చిన్న వయస్సు నుంచే ఉత్సుకతను రేకెత్తించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ఈ స్పేస్ ల్యాబ్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. యాక్టివిటీ-బేస్డ్, ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు అంతరిక్ష శాస్త్రం, ఖగోళ శాస్త్రం, శాటిలైట్ టెక్నాలజీ, రాకెట్రీ, రోబోటిక్స్, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన అంశాలపై పట్టు సాధిస్తారు. ఇది అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలపై వారికి లోతైన అవగాహనను కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు మాట్లాడుతూ, "అంతరిక్ష విద్య అంటే కేవలం గ్రహాలు, నక్షత్రాల గురించి చదువుకోవడం మాత్రమే కాదు, ఇది విద్యార్థులు పెద్ద కలలు కనేలా, శాస్త్రీయంగా ఆలోచించేలా, రేపటి భవిష్యత్తు ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా ప్రేరేపిస్తుంది. ఇది ఏరోస్పేస్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఖగోళ శాస్త్రం, ఆస్ట్రోఫిజిక్స్ వంటి అనేక అత్యాధునిక రంగాలలో వైవిధ్యమైన కెరీర్ అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని అన్నారు. పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రిన్సిపాల్ పి. గోపీకృష్ణ మాట్లాడుతూ... విద్యా రంగంలో అత్యుత్తమ ప్రమాణాల కోసం నిరంతరం కృషి చేస్తూ, ఈ అద్భుతమైన ల్యాబ్ ఏర్పాటుకు కారణమైన దార్శనిక చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పారమిత స్పేస్ ల్యాబ్ స్థాపన అనేది విద్యార్థులకు ప్రపంచ స్థాయి అభ్యాస అవకాశాలను అందించడానికి, ఆవిష్కరణల ద్వారా వారిని భవిష్యత్తుకు సిద్ధం చేయడానికి మా సంస్థ కట్టుబడి ఉందనే విషయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ పారమిత స్పేస్ ల్యాబ్ ప్రారంభంతో, పారమిత హెరిటేజ్ పాఠశాల వినూత్న విద్యా విధానంలో మరోసారి తన అగ్రగామి స్థానాన్ని చాటుకుంది. విద్యార్థుల జిజ్ఞాసకు ఆవిష్కరణలు తోడయ్యేలా ఒక గొప్ప వాతావరణాన్ని సృష్టిస్తూ.. రేపటి తరం శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, అంతరిక్ష పరిశోధకులుగా వారు ఎదగడానికి పారమిత హెరిటేజ్ పాఠశాల స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు. యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్తెలు దాటిపోతున్న కానరాని వర్షాలు

భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు బోర్లపై ఆధారపడే పరిస్థితి లేకుండా పోయింది.జిల్లాలో సాగు చేస్తున్న పంటల వివరాలు.జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్‌లో మొత్తం 5.65 లక్షల ఎకరాలలో వివిధ పంటల సాగు లక్ష్యంగా వ్యవసాయ శాఖ నిర్దేశించింది. ప్రస్తుతం జిల్లాలో 5.65 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఇందులో ముఖ్యంగా వరి 3.20 లక్షల ఎకరాలు, పప్పు దినుసులు 52,500 ఎకరాలు, మొక్కజొన్న 48,200 ఎకరాలు, పత్తి 46,500 ఎకరాలలో పంటల సాగు కొనసాగుతోంది. వరి సాగు అత్యధికంగా 3.20 లక్షల ఎకరాల్లో చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వర్షాలు లేక చెరువులు, కుంటలు నిండకపోవడంతో వరి నాట్లు కూడా ఆలస్యమవుతున్నాయి.వర్షం కోసం అన్నదాతల ఎదురుచూపులు.వారం రోజుల్లో వర్షాలు కురిస్తేనే పంటలు దక్కుతాయని, లేకపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోతున్నారు. రోహిణి, మృగశిర, ఆరుద్ర కార్తెలు దాటిపోయినా చినుకు జాడ లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు వరుణదేవుడి కోసం ఆకాశం వైపు చూస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. పెట్టుబడిడండగై అప్పులపాలవు తామేమోనని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి.ఈ పరిస్థితులపై వర్షపాతం సాధారణం . తక్కువగా నమోదైంది. ఈ నేపథ్యంలో రైతులు అధిక పెట్టుబడి, అధిక నీరు అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండాలి. ఇప్పటికే విత్తిన చోట మొలకెత్తకపోతే మళ్లీ అవే పంటలు వేయకుండా, తక్కువ వ్యవధిలో, తక్కువ నీటితో వచ్చే కంది, జొన్న, ఆముదం, కొర్ర వంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి. జిల్లాలో సూక్ష్మ సేద్య పరికరాలు ఉన్న రైతులు వాటిని వినియోగించుకోవాలి. వ్యవసాయ శాఖ రైతులకు అన్ని విధాలా సహకరిస్తుంది. అనవసరంగా పెట్టుబడి పెంచుకోవద్దు" అని సూచించారు.



## మల్లాపూర్ మండలం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు

**మల్లాపూర్, జూన్ 27(జనంసాక్షి)** మండలం లోని గొర్రెపల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధుల నుండి ప్రభుత్వపాఠశాలలో ప్రహరీ గోడ మరియు మూత్ర శాలల నిర్మాణం కొరకు 12 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు 8 లక్షల నిధులు మంజూరు చేసినా, అలాగే మల్లాపూర్ మండల కేంద్రం లో 62 లక్షల నిధుల నుండి మంజూరు చేసిన పనులకు శనివారం రోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం చేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు . అనంతరం గొర్రెపెల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు సిర్పూర్ గ్రామంలో 15 లక్ష ల సిసి రోడ్లకు మంజూరైన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామలలో సమస్యలు పరిష్కరించడానికి మరియు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు ప్రజాపాలన నినాదంతో పనులను చేస్తూ ఎల్లవేళలా మీతో కలిసి ఈ మండలాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి, చిట్యాల లక్ష్మణ్, పెంట సౌజన్య- శ్రీనివాస్ ఉప సర్పంచ్ తోటరాజు, ఎంపీడీవో శ్రీకాంత్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు రొండ్ల రాజేశ్వరి -రాజారెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ ఉపాఅధ్యక్షులు కనుముల వెంకటేష్, సర్పంచులు, నారాయణ గౌడ్, గొండ రాజేందర్, గోల్కొండకల రమేష్,ఎక్స్ జెడ్పీటీసి ఎలా జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య, నల్ల బాపురెడ్డి,పుంద్ర శ్రీనివాస్, గడ్డం సోమిరెడ్డి, నూతిపెల్లి రాజం, కోటగిరి ఆనంద్ గౌడ్, సిరిపురం రవీందర్, కౌన్సిలర్ బత్తు?ల నరేష్ బొల్లం రఘు, గడ్డం లింగారెడ్డి, వంజరి మల్లేష్ మరియు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## కార్మికుల కోసం లైఫ్ స్కిల్ అకాడమి వద్ద ..

### కూరగాయ విత్తన పంపిణీ కార్యక్రమం..

**గోదావరిఖని, జనంసాక్షి :** సమాజ అభివృద్ధి.. సుస్థిర జీవనోభివృద్ధి ప్రోత్సాహకానికి ఎన్టిపిసి రామగుండం, బ్లాక్-2 లోని లైఫ్ స్కిల్ అకాడమి వద్ద కూరగాయ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చంద్రన్ కుమార్ సమంత హాజరయ్యారు. రైతులకు కూరగాయ విత్తనాలను పంపిణీ చేసి, ఉత్పాదకత, ఆదాయం పెంచడానికి అభివృద్ధి చేసిన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ప్రోత్సహించారు. కార్యక్రమ సమయంలో ?10.30 లక్షల విలువైన కూరగాయ విత్తనాలను సుమారు 20 గ్రామాలు, కార్పొరేషన్ డివిజన్లకు చెందిన 200 మంది రైతులకు, ప్రాజెక్ట్-ప్రభావిత, పరిధి ప్రాంతాలపై పంపిణీ చేశారు. సమావేశంలో సమంత మాట్లాడుతూ సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రాముఖ్యతను వివరించారు.వివిధ సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా రైతు సమాజాన్ని మద్దతు ఇవ్వడంలో ఎన్ టి పి సి కట్టుబడ్డదనే విషయాన్ని తిరిగి చెప్పారు. భాగగ్రాహకులు, సమయానికి మద్దతు ఇచ్చిన ఎన్ టి పి సి కి కృతజ్ఞతలను తెలిపారు.

### రైతు భరోసా పథకానికి

## దరఖాస్తుల ఆహ్వానం

**జూలై 5లోపు ఏఈఓలకు దరఖాస్తులు సమర్పించాలి**



మండలంలోని కొత్త పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసా పథకానికి తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సూచించారు. ఈ ఏడాది జూన్ 15వ తేదీ లోపు కొత్త పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ అర్హులని తెలిపారు.రైతులు తమ దరఖాస్తులను జూలై 5వ తేదీలోపు సమీప వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు)కు సమర్పించాలని కోరారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా పుస్తకం లేదా పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు.మండలంలోని ఆదివారంపేట క్లస్టర్‌లో 27 మంది, కల్వచర్ల క్లస్టర్‌లో 25 మంది, సుందిళ్ల క్లస్టర్‌లో 22 మంది కొత్త పట్టాదారులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన రైతులందరూ గడువులోగా దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకం ప్రయోజనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

## రాంరెడ్డిపల్లి గ్రామంలో మంచినీళ్ల సమస్య



**ముస్తాబాద్ జూన్ 27(జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం రాం రెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు మంచి నీళ్లు అందిస్తున్నారు. గత వారం రోజుల నుండి మోటర్ చెడిపోయి ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు సర్పంచ్ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలగవద్దని ఒక ఉద్దేశంతో ట్యాంకర్ ద్వారా దాహం తీరుస్తున్న సర్పంచ్ లక్ష్మి. పంచాయతీరాజ్ ఏఈ గ్రామాలపై దృష్టి పెట్టకపోవడం మంచినీళ్ల సమస్యను తెలుసుకోకపోవడం సంబంధించిన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తా

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజబాబు గౌడ్ ఎన్నిక



**భిక్కనూరు (జనంసాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన న్యాయవాది పార్టీ నాయకులు కామారెడ్డి జిల్లా గౌడ్స్ అఫిషియన్స్ అండ్ ప్రొఫెషనస్ అసోసియేషన్ కార్యదర్శిగా లింగాల రాజబాబు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాజబాబు గౌడ్ మాట్లాడుతూ జిఓపిఏ వేదికగా గౌడ సమాజ అభ్యున్నతికి నిరుపేద గౌడ కులస్తుల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, సమాజ సంక్షేమం కోసం ఈ సంస్థ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని జిల్లాలో మరింత విస్తృత స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు, అలాగే కామారెడ్డి జిల్లాలో 5000 సభ్యత్వాల అనుభవ లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు, జిల్లాలోని గౌడ కులస్తులు ఉద్యోగులు అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రొఫెషనల్ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాజసేవ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు, తనపై విశ్వాసం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా నాయకత్వం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు గౌడకులస్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జూలై 3 నాటికి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

## - గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు బీఎల్‌వోలకు సహకరించాలి

## - ప్రగతి నగర్‌లో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూన్ 27(జనంసాక్షి) :**
ఓటరు నమోదు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జులై 3వ తేదీలోపు ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం పెద్దపల్లి పట్టణంలోని 4 వ వార్డు ప్రగతి నగర్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ఆన్‌లైన్ ప్రక్రియను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ఫారాల పంపిణీ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జులై 3 నాటికి ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిస్థాయిలో ముగించాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో బీఎల్‌వోలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు పూర్తి సహకారం అందిస్తూ ఫారాల పంపిణీని వేగవంతం చేయాలని తెలిపారు.ప్రతి ఓటరికి రెండు ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, ఒక ఫారాన్ని ఓటరు వివరాలతో నింపించి స్వీకరించగా, మరో ఫారంపై స్వీకరణ ధృవీకరణ చేసి రసీదుగా ఓటరికి తిరిగి అందజేయాలని సూచించారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఇంటికి చేరుకొని ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందించేలా అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రశ్నిస్తే ఇదేనా సమాధానం..?

## - వార్డు సభ్యుడిపై సర్పంచ్ భర్త కుమారుడు దౌర్జన్యం

## - తండ్రి కొడుకులపై కేసు నమోదు చేసిన పోలీసులు



**పెద్దపల్లి,జూన్ 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామ పంచాయతీలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేని పరిస్థితులు నెలకొన్నాయని,అభివృద్ధిని ప్రశ్నించినందుకు వార్డ్ సభ్యుడిపై సర్పంచ్ భర్త,కుమారుడు దౌర్జన్యానికి దిగారంటూ 5వ వార్డ్ సభ్యుడు బొల్లం వినయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ నోట్ ద్వారా వివరాలను వెల్లడించారు.ఈ నెల 1న జరిగిన గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశంలో గ్రామాభివృద్ధి పనులు మరియు భోజన్న చెరువుకు సంబంధించిన ప్రజా సమస్యలను తాను చర్చకు పెట్టానని వినయ్ తెలిపారు. ఈ క్రమంలో,ఎటువంటి అధికారిక హోదా లేని గ్రామ సర్పంచ్ భర్త నర్ల పోల్ రాజ్ మరియు వారి కుమారుడు నర్ల సాయి సమావేశంలోకి దూరి,తనను అడ్డుకోవడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేశారని ఆయన ఆరోపించారు.కేవలం తనను మాత్రమే కాకుండా,సమావేశంలో విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులను కూడా వారు అత్యంత అసభ్య పదజాలంతో దూషించారని,అంతటితో ఆగకుండా రాష్ట్ర మహిళా మంత్రి సీతక్క మరియు స్థానిక శాసనసభ్యుడిని సైతం వారు అవమానకరంగా మాట్లాడారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న సమావేశంలో సర్పంచ్ కుటుంబ సభ్యుల తీరుపై వినయ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై వెంటనే స్పందించిన బాధితుడు వినయ్ పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు,నర్ల పోల్ రాజ్ మరియు నర్ల సాయిలపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వినయ్ తెలిపారు.ప్రజా ప్రతినిధులపై దాడులకు పాల్పడటం,అధికారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని,ఇలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బోలం వినయ్ డిమాండ్ చ.



# స్మోకింగ్ జోన్ల పై పోలీసుల మెరుపు దాడి

## - స్మోకింగ్ జోన్లు నిర్వహిస్తున్న వారిపై కోప్టా చట్టం ప్రకారం చర్యలు తప్పవు

## - పెద్దపల్లి సిఐ కే ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి,జూన్ 27(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలో శనివారం పెద్దపల్లి సిఐ కే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్మోకింగ్ జోన్ ల పై మెరుపు దాడులు నిర్వహించారు. ఎస్ ఐ నరేష్ తో కలిసి పలు ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికి జరిమానాలు విధించారు. కోప్టా చట్టం అమలు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పలు దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై స్మోకింగ్ జోన్లు నిర్వహిస్తున్న వారిపై కోప్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రవీణ్ కుమార్ తో పాటు ఎస్ ఐ లు నిర్వహిస్తున్న కె నరేష్. జె నరేష్, రూరల్ ఎస్సై మధుకర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై 11 మందిపై కేసు నమోదు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## - అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు

పెద్దపల్లి,జూన్ 27(జనంసాక్షి) : మంథని మండలం మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ శాఖ తనిఖీ నివేదికలు, పంచనామా, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధికారులు మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 11 మందిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 137 తేదీ : 25/06/2026 ,సెక్షన్లు318(4), 316(4), 316(5),338,61(2) కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.ప్రాథమిక విచారణలో ట్యాబ్ ఆపరేటర్ నకిలీ ట్రక్ చిట్లు సృష్టించడం, కొనుగోలు రికార్డుల్లో అక్రమ నమోదులు చేయడం, స్టాఫ్ అసిస్టెంట్ అక్రమ ధాన్యం రవాణాకు సహకరించడం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ప్రమేయంతో కుట్రపూరితంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న 11 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు, దర్యాప్తులో మరెవరి ప్రమేయం వెలుగులోకి వచ్చినా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.తనిఖీల్లో మూడు లారీల్లో తరలిస్తున్న 2,213 బస్తాల (885.20 క్వింటాళ్లు) ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఎనిమిది నకిలీ ట్రక్ చిట్ల ద్వారా 5,421 బస్తాల (2,168.40 క్వింటాళ్లు) ధాన్యాన్ని కొనుగోలు రికార్డుల్లో అక్రమంగా నమోదు చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పేర్కొన్నారు.రైతుల శ్రమను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేలా అన్ని కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు కూడా తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆ ప్రకటనలో తెలిపారు.






## పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం వెనుక పెద్ద కుట్ర ఉంది

**- బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**

**- పెద్దకల్వల భూ నిర్వాసిత రైతులకు మద్దతుగా దాసరి ఉష**

పెద్దపల్లి,జూన్ 27(జనంసాక్షి) :

పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామం వద్ద ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది.అధికారులు రైతులను సంప్రదించకుండా,ఏకపక్షంగా వ్యవసాయ భూముల్లో మార్కింగ్‌లు వేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు.ఆందోళన చేస్తున్న భూ నిర్వాసిత రైతులకు ఆమె సంఘీభావం ప్రకటించారు.గతంలో గ్రామ ప్రజాప్రతినిధికి చెందిన స్థలానికి సమీపంగా బైపాస్ రోడ్డు ఉండాలని నిర్ణయించినప్పటికీ,తాజాగా ప్రణాళికను మార్చి,చిన్న,సన్నకారు రైతుల సారవంతమైన వ్యవసాయ భూముల మీదుగా రోడ్డును మళ్లించడం వెనుక పెద్ద కుట్ర ఉందని దాసరి ఉష ఆరోపించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, హడావుడిగా ఎర్రజెండాలు పాతడం వెనుక అధికార పార్టీ నేతల స్వార్థం దాగి ఉందని ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ రైతుల పొట్ట కొట్టి,వారి భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గమని,ఒక రైతుకు మూడు ఎకరాల వరకు భూమి పోయే పరిస్థితి ఉంటే, ఆ కుటుంబాలు రోడ్డున పడతాయని,దాదాపు 15 ఎకరాల సారవంతమైన భూమి ఈ సర్వే వల్ల నాశనమవుతోంది.కొందరు బడా వ్యక్తుల అక్రమ కట్టడాలను కాపాడటం కోసం,పేద రైతుల భూములను బలి ఇస్తారా అని ప్రశ్నించారు.భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించకుండా,రైతుల అనుమతి లేకుండా చేసే సర్వేలను వెంటనే నిలిపివేయాలన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి,భూ నిర్వాసిత రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు.రైతుల సమస్యను పట్టించుకోకుండా,బలవంతంగా భూసేకరణకు ప్రయత్నిస్తే రైతుల సమస్య పరిష్కారమయ్యే వరకు వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని,అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె స్పష్టం చేశారు.

## జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర వర్గాల ఆధిపత్యం చెల్లదు

**- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్**

**- దళిత, గిరిజన విలేకరుల హక్కుల సాధనకై హైదరాబాద్‌లో జూన్ 29న భారీ ముట్టడి**

**- పెద్దపల్లిలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం**



పెద్దపల్లి,జూన్ 27(జనంసాక్షి) :

రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలిస్టులను తొక్కేయాలని చూస్తే ఊరుకునేది లేదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్ హెచ్చరించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత,గిరిజన జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం ఈనెల 29న హైదరాబాద్‌లోని ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు వెల్లడించారు.ఈ ఆందోళనను విజయవంతం చేయడానికి అన్ని మండలాల ప్రతినిధులు తరలిరావాలన్నారు.గత ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు దళిత, గిరిజన విలేకరులకు కార్డుల పంపిణీలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎస్సీ,ఎస్టీ ప్రతినిధులను కుల వివక్షతో పక్కన పెడుతున్నారని ఆరోపించారు.ఈ వివక్షతను అడ్డుకోవడానికి జిల్లాలు,మండలాల నుండి సామాజిక శక్తులు,జర్నలిస్టులు కదలిరావాలన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం విద్యా రాయితీలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ హక్కుల సాధన కోసం జరగబోయే ఆందోళనకు దళిత, గిరిజన సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని ఆరెల్లి మల్లేష్ కోరారు. దళిత విలేకరుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని,కమిషనర్ ఆఫీస్ ముట్టడి ద్వారా ప్రభుత్వానికి దళిత జర్నలిస్టుల సత్తా చాటతామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఈదునూరి జైపాల్,అవునూరి సంపత్,మాచర్ల వంచి కృష్ణ, రేవెల్లి తిరుపతి పాల్గొన్నారు.





## నేడు పల్స్ పోలియో!!!

**- పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత**

**సుల్తానాబాద్,జూన్ 27(జనంసాక్షి) :**

నేడు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో మండల ప్రజలందరూ చురుకుగా పాల్గొని, 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత కోరారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగంగా, ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా వ్యవహరించి, సమీప పోలియో బూత్‌కు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు."రెండు చుక్కలు - ప్రతి చిన్నారికి, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు" అనే నినాదంతో, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలో 3290 చిన్నారులకు గాను పోలియో చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా 35 బూతులను ఏర్పాటు చేసినట్లు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ఫర్హా త్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. పోలియో చుక్కలకు మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తిప్పరాజు రమేష్ స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయం తో పాటు బస్ స్టాండ్, అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలలో బూతులను ఏర్పాటు చేసినట్లు, మున్సిపల్ చైర్మన్ తో పాటు తాను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.



## భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**వేములవాడ, జూన్ 27 (జనంసాక్షి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆలయానికి విచ్చేసి శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ కి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో, స్వస్తివాచనంతో ఘన స్వాగతం పలికారు.శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహ మండపంలో శనీశ్వర స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం నల్ల వస్త్రం సమర్పించి, నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేసి శని దోష నివారణ కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి , సహాయ కార్యనిర్వహణాధికారులు ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



## బాలసదన్ సందర్శించిన జడ్జి భవాని

**సుల్తానాబాద్,జూన్ 27(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి వంగర భవాని పట్టణంలోని నూతనంగా నిర్మించబడిన బాలసదన్, వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల స్కూల్ ను శనివారం సందర్శించారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకుల పనితీరు పై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు తదనంతరం బాలసదనం ను సందర్శించిన స్టాక్ రిజిస్టర్ లను, పిల్లలకు అందించే మెనూ కూడా పరిశీలించారు పిల్లలకు సరియైన ఆహారం వసతులు కల్పించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను లేదా జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు తెలిపినట్లైతే సమస్య పరిష్కారం వీలు కల్పిస్తారని జడ్జి భవాని తెలిపారు. మానసిక వికలాంగుల స్కూల్ ను సందర్శించి టీచర్లను బోధన పద్ధతులను చూసి సంతృప్తి చెందారు.

## వర్షాలు లేక ఎండిపోతున్న విత్తనాలు

**పత్తి విత్తనాలకు ట్యాంకర్ ద్వారా నిలందిస్తున్న రైతులు**

**వేములవాడ(జనంసాక్షి):**

పత్తి పంటపై ఆశలు పెట్టుకున్న రైతులకు వర్షాభావం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మృగశిర కార్తె ప్రారంభం కావడంతో మంచి వర్షాలు పడతాయని ఆశించి రైతులు పత్తి విత్తనాలు వేశారు. వాటిని బతికించుకునేందుకు వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు అయ్యేరుపల్లి గ్రామానికి చెందిన ఉల్లెందుల పోచయ్య కు తనకున్న నాలుగు ఎకరాల పొలంలో నాటిన పత్తి విత్తనాలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు అందిస్తున్నాడు. పెట్టిన పెట్టుబడి వృథా కాకుండా కాపాడుకునేందుకు రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తున్నారు.

కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పత్తి విత్తనాలకు నీరందిస్తున్నారు. ఒక ట్యాంకర్ కు 1500 రూపాయలు నాలుగు ఎకరాలకు దాదాపు ఎనిమిది ట్యాంకర్లు నీరు అవసరం, దాదాపు 12 వేల రూపాయలు రైతుకు అదనపు భారం పడుతుందని తెలిపారు.ప్రభుత్వం కూడా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

# పోలియో రహిత సమాజమే మన అందరి లక్ష్యం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27: జనం సాక్షి

పోలియో రహిత సమాజమే మన అందరి లక్ష్యం అని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజశ్రీ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్నీ పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుండి పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు భుజంగరావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ పోలియో నిర్మూలనపై నిండు జీవితానికి రెండు చుక్కలు, మనందరి పంతం పోలియో అంతం,లాంటి అవగాహన నినాదాలను చేస్తూ బస్టాండ్, తిలక్ గార్డెన్ చౌరస్తా మీదుగా డి ఐ ఓ ఆఫీసు వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి జూన్ 28 ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కల మందును అందించాలని ఏ ఒక్కరు తప్పిపోకుండా పకడ్బందీ ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. జూన్ 28 ఆదివారం బూతు వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కల మందు వేస్తారని, బూతు వద్ద చుక్కల మందు వేయించని చిన్నారులకు జూన్ 29 మరియు 30 తేదీలలో గృహ సందర్శన చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు చుక్కల మందు అందించాలన్నారు.ఈ సందర్భంగా పోలియోపై అవగాహన కలిగించే పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ర్యాలీ అనంతరం పోలియోనిర్మూలన పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విలేకరుల సమావేశం నిర్వహించి అనేక విషయాలు తెలియజేశారు. జిల్లాలో ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు మొత్తం 1,91,883, వీరందరికీ ఒక 1007 బూతులను ఏర్పాటు చేసినట్లు, పట్టణ కేంద్రాల్లో 241 బూతులను, గ్రామీణ ప్రాంతాల్లో 766 బూతులను, 37 ట్రాన్సిట్ బూతులను, 37 మొబైల్ బూతులను, 101 పర్యవేక్షణ అధికారులను, 4277 బూతు మెంబర్లను, 428 ఆరోగ్య కార్యకర్తలను, 1112 ఆశ కార్యకర్తలను,1501 అంగన్వాడీ కార్యకర్తలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం కోసం 2,11,100 పోలియో డోసుల ను అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, తాండాలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణాలు జరిగే ప్రదేశాలు, మురికివాడలలో, హై రిస్క్ ఏరియాలలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను తప్పిపోకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కల మందు వెయ్యాలన్నారు.



అదేవిధంగా అన్ని శాఖల సమన్వయంతో సహకారంతో బూతు స్థాయి నుండి ప్రతి గ్రామం, పట్టణంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ రాములు, డిఐఓ డాక్టర్ అశోక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, డాక్టర్ వెంకటేష్, వైద్యాధికారులు డాక్టర్ అజ్మతునిస, డాక్టర్ సుసేన, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ ప్రతాప్,ఎస్ ఓ రాజేశ్వర్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి హెచ్ ఈలు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మనోహర్, సలీం, హెచ్ ఇ ఓ లు గోవర్ధన్, నాగరాజు,వెంకట్ రవి ,లింభారెడ్డి ,శంకర్, రవి చందర్, శాంత కుమారి పర్యవేక్షణ అధికారులు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేసిన రికార్డు అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్ శాఖాపరమైన విచారణకు ఆదేశాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27: జనం సాక్షి**

నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జె.రాహుల్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కఠిన చర్యలకు ఉపక్రమించారు. సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయడంతో పాటు, శాఖాపరమైన విచారణకు ఆదేశించారు.నిజామాబాద్ నార్త్ మండలం పరిధిలోని కంటేశ్వర్ ప్రాంతంలో సర్వే నంబర్లు 291/ఏ, 291ఏఏ, 292లకు సంబంధించిన రెవెన్యూ రికార్డుల్లో టాంపరింగ్ జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందిస్తూ, ప్రాథమిక విచారణ జరిపించారు. రెవెన్యూ రికార్డుల టాంపరింగ్ వాస్తవమేనని విచారణలో వెల్లడైంది. దీంతో విచారణ నివేదిక ఆధారంగా, రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రికార్డు అసిస్టెంట్ జే.రాహుల్ ను సస్పెండ్ చేయడంతో పాటు శాఖాపరంగా సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. శాఖాపరమైన విచారణ అనంతరం సమగ్ర నివేదికను అనుసరిస్తూ తదుపరి చర్యలు ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం, విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



సదాశివనగర్, జూన్ 27 (**జనంసాక్షి**):

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు బాకోళ్ల రక్షిత ట్రిబుల్ ఐటీలో (ఎఎమి) సీటు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో ఆమెను గ్రామస్తులు, టీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రక్షితకు శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.విద్యార్థిని భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబంతో పాటు గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రక్షిత ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని రక్షితకు శుభాకాంక్షలు తెలిపారు.

# భరత్ చంద్ర లో హిందు విద్యార్థులకు ఉర్దూ పాఠాలు

**- పాఠశాలలోనే హిందువు పిల్లలచే నమాజ్ చేయించిన మైనారిటీ ప్రిన్సిపల్.**

**- హిందువుల మనోభావాలు దెబ్బతీశారన్న బిజెపి నాయకులు..**

**ఆర్మూర్,జూన్ 27 (జనంసాక్షి):**

ఆర్మూర్ పట్టణంలోని భరత్ చంద్ర పాఠశాలలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మైనార్టీ వర్గానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు అమిర్, కరస్పాండెంట్ మల్లయ్య విద్యార్థులకు ఉర్దూ పాఠాలను ప్రోత్సహిస్తున్నారని ఆర్మూర్ బిజెపి పట్టణ శాఖ నాయకులు పాఠశాలను ముట్టడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు బిజెపి నాయకులను సమన్వయం చేసుకొని పాఠశాలలోని హిందూ విద్యార్థులను నమాజ్ చేస్తున్న ఘటనపై మండిపడ్డారు.హిందువుల పిల్లలకుఉర్దూ విద్యాభ్యాసం ఎందుకు చేస్తున్నారని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు.దీంతో పాఠశాల యాజమాన్యం,బిజెపి నాయకుల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు పాఠశాల ప్రాంగణానికి చేరుకుని యాజమాన్యం,బిజెపి నాయకుల మధ్య గొడవ జరగకుండా ఆపారు.హిందువుల పిల్లలకు ఉర్దూ విద్యాభ్యాసం నేర్పిస్తే, ముస్లింల పిల్లలకు భగవద్గీత ను నేర్పిస్తున్నారనా అని అడిగారు.భరత్ చంద్ర పాఠశాలను వెంటనే చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఆర్మూర్ ఎంఈఓ అందుబాటులో లేకపోవడంతో బాల్కొండ కు చెందిన ఎంఈఓ వచ్చి జరిగిన తీరును పరిశీలించారు.ఆ వెంటనే ఆర్మూర్ ఎమ్మార్వో సత్యనారాయణ పాఠశాలకు చేరుకొని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తరగతుల వారిగా తిరిగి వివరాలు



అడిగి తెలుసుకున్నారు.కొందరు విద్యార్థులు ఉర్దూ నేర్పిస్తున్నారని చెప్పడం,మరికొందరు హిందువు విద్యార్థులు నమాజ్ (కల్మా) అధికారుల ముందే చేశారు.హిందువు తల్లిదండ్రులు ఇండ్లలో పాఠశాల పిల్లలు ఇంట్లో నమాజ్ చేయడంతో విషయం బయటకు వచ్చిందని వారు వాపోయారు.ఆర్మూర్ సత్యనారాయణ గౌడ్ తదుపరి విచారణ నిమిత్తం భరత్ చంద్ర పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి డాక్టర్ ఉమాకాంత్

**పెద్ద కొడప్గల్ జూన్ 27 (జనంసాక్షి):**

పల్స్ పోలియో చుక్కలను తప్పకుండా వేయించాలని పెద్ద కొడప్గల్ వైద్యుడు ఉమాకాంత్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యుడు ఉమాకాంత్ మాట్లాడుతూ... జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో మందును వేయించడం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ప్రీ ప్రైమరీ తరగతిని పరిశీలించిన ఎంఈఓ

**పెద్ద కొడప్గల్ జూన్ 27 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక తరగతి గదిని శనివారం విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ... పెద్ద కొడప్గల్ పూర్వ ప్రాథమిక బోధకురాలిగా తోట్ల రాధ, ఆయాగా వెన్నెల, కాస్లాబాద్ పూర్వ ప్రాథమిక బోధకురాలిగా మౌనిక, ఆయాగా సీమాబేగం నియామకం అయినట్లు తెలిపారు. పెద్దకొడప్గల్ పూర్వ ప్రాథమిక తరగతిలో 10 మంది, కాస్లాబాద్ పూర్వ ప్రాథమిక తరగతిలో 11 మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్యా, సీఆర్పీ రాములు, సిబ్బంది ఉన్నారు.

# గ్రామాలలో మహిళా సభ ఘనంగా నిర్వహణ

పిట్లం జూన్ 27(జనం సాక్షి)

పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్, కంబాపూర్ గ్రామాలలో మహిళ సాధికారత కుటుంబ సంక్షేమంపై గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహిళా సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న కొడపుగల్, సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్, కంబాపూర్ సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ మాట్లాడుతూ... బాలికలకు సరైన పోషకాహారం అందకపోతే రక్తహీనత వస్తుంది కాబట్టి రోజు పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు, ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ వర్షాకాలం దృష్ట్యా దోమలు, మురికి నీరు వల్ల వచ్చే జ్వరాలు కలరా, టైఫాయిడ్, డెంగ్యూ గురించి వివరించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. కుటుంబం బాగుపడాలంటే ముందు మహిళా బాగుండాలి, స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకొని చిన్న వ్యాపారులు చేయాలని తెలిపారు. సంఘం అంటే కేవలం పొదుపు కోసం కాదు కలిసి వ్యాపారం చేసి లాభాలు పంచుకోవడానికి అని అన్నారు. మహిళలందరూ కలిసి పనిచేసే కుటుంబ ఆదాయం పెంచుకోవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ మహిపాల్ రెడ్డి

**ముస్తాబాద్ జూన్ 27 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామములో కేంద్ర ప్రభుత్వ నిధులతో 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం గ్రామ సర్పంచ్ పెండ్యాల మహిపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సచివాలయం ఎంత అవసరమో గ్రామానికి గ్రామపంచాయతీ అంతా అవసరమని అని అన్నారు. ఆయా పార్టీలు ఎలక్షన్ సమయాల్లో రాజకీయం చేయడం సరికాదని అన్నారు. త్వరలో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఈ గూడు లేని వారికి ఇందిరమ్మఇండ్లు అందిస్తూ కొండాపూర్ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంతమంది నాయకులు టైం పాస్ మాటలు మాట్లాడుతూ ప్రజలను పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తారు. అది వారికి వదిలేయాలి గ్రామంలో సిసి రోడ్లు పైప్ లైన్లు



మెలికపోయిన పనులు కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తాము సర్పంచ్ చెప్పిన విధంగా పనులు త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామఉప సర్పంచ్ పర్శరాములు, గ్రామ వార్డు సభ్యులు కొత్తపల్లి శివ, న్యాలం జ్యోతి, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, మండల తహశీల్దార్ ఎండి ఫారూఖ్, మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య, మిరియాల కర్రీ శ్రీనివాస్, నామపూర్ సర్పంచ్ మాదాస్ అనిల్, ఎంపీఓ వాజిద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొడం రాజిరెడ్డి, కస్తూరి కొండల్ రెడ్డి, యారటీ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మందా బాల్ రెడ్డి, బొందుగుల దేవిరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ క్యారం రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**కథలాపూర్ జూన్ 27 (జనం సాక్షి )**



కథలాపూర్ మండల పరిధిలోని కథలాపూర్ గ్రామ శివారులో నుండి అక్రమంగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఇసుకను తరలిస్తున్న నెంబర్ టీ జి 1టీ 3377 గల టిప్పర్ ను పట్టుకొని, అట్టి టిప్పర్ డ్రైవర్ మరియు యజమాని అయిన కోత్తూరి సురేష్ గ్రామం రామలచ్చక్కపేట అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలియజేశారు.

# అప్పుల బాధ భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య

**మల్లాపూర్, జూన్27 (జనంసాక్షి)**



అప్పుల బాధలు భరించలేక ఆత్మ చేసుకున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు వివరాల్లోకి వెళ్తే మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో చిన్నోళ్ల శంకర్ అనే అతను గత కొన్ని నెలలు బెరహాన్ లో పని లేక గల్ఫ్ దేశం నుండి తిరిగి రావడం వలన అప్పుల బాధ భరించలేక మనస్థాపం చెందిశనివారం రోజున నిజం షుగర్ ఫ్యాక్టరీ ముత్యంపేట్ రామాలయం గుడి వద్ద గల చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతి చెందిన శంకర్కు ఇద్దరు కుమారుడు ఉన్నట్టు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య చిన్నోళ్ల సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# రిటైర్డ్ తహసీల్దార్ గణపతి రెడ్డి కుటుంబానికి 10వేల ఆర్థిక సాహాయం అందజేత..

**చిగురుమామిడి జూన్ 27(జనంసాక్షి):**



అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందిన విశ్రాంత తహసీల్దార్ దేవసాని గణపతి రెడ్డి కుటుంబానికి కరీంనగర్ రెవెన్యూ రిక్రియేషన్ క్లబ్ శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈనేల 15న గణపతి రెడ్డి మృతి చెందగా ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ క్లబ్ తరపున ఆయన భార్య దేవసాని సుశీలకు 10వేల రూపాయల విలువైన చెక్కును కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. గణపతి రెడ్డి మృతికి గల కారణాలను వారి కుమారులైన దేవసాని శ్రీనివాస్ రెడ్డిని, ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ రిక్రియేషన్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య, అసోసియేట్ అధ్యక్షుడు తాటిపల్లి ఈశ్వర్ తోపాటు పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గణపతి రెడ్డి రెవెన్యూ శాఖలో అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు స్మరించుకుంటూ, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని కరీంనగర్ జిల్లా పెన్షనర్స్ ట్రస్ట్ ఒక ప్రకటనలో వెల్లడించారు.



# రహదారి గుంతలను పూడ్చాలని బీజేపీ నాయకుల వినూత్న నిరసన

**బోధన్, జూన్ 27 ( జనంసాక్షి ) :**
బోధన్ రాకాసిపేట్ అయ్యప్ప గుడి కమాన్- ఆటో స్టాండ్ మధ్యలో ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రహదారి వెంబడి ఏర్పడ్డ గుంతలలో వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, 11 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక రేణుక బాలరాజు, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, రాజులదేవి పవన్ కుమార్, మాసిని వినోద్, హన్మాండ్లు చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి మిర్జాపూర్ అరవింద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పార్టీ నాయకులు పప్పుల వేణు, కన్నె శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, ఫణీంద్ర, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ అదుపుతప్పి ఆటోను ఢీ

**మల్యాల జూన్ 27 (జనం సాక్షి)**



నూకపెల్లి వరద కాలువ వద్ద జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి పై ఆటో వంట చెరకు లోడుతో జగిత్యాల వైపు వెళుతుండగా లారీ వెనుక నుండి ఢీ కొట్టగా అదుపుతప్పి బోల్తా పడ్డ ప్రమాదంలో డ్రైవర్ రమేష్ కు స్వల్ప గాయాలయ్యాయి, స్థానికులు చందు, వర్మ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో అక్రమ వసూళ్లపై విచారణ చేపట్టాలి :దండు వినోద్

వేములవాడ, జూన్ 27 (జనంసాక్షి):
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల నుండి సాగుతున్న అక్రమ వసూళ్లపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలయ కార్యనిర్వహణాధికారి ఈఓ కి ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దండు వినోద్ మాట్లాడుతూ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టే చోట, ఇతర సేవల వద్ద ఎలాంటి అధికారిక రుసుము పట్టికలు లేకుండా భక్తుల నుండి ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాలపై దినపత్రికల్లో ఆధారాలతో సహా కథనాలు వచ్చినప్పటికీ ఆలయ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. రశీదులు లేకుండా సాగుతున్న ఈ వసూళ్లు భక్తులకు తీవ్ర ఇబ్బంది కలిగించడమే కాకుండా ఆలయ ప్రతిష్టను మసకబారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ ఈఓకు సమర్పించిన వినతిపత్రంలో పత్రికా కథనాలపై తక్షణమే నిష్పక్షపాత విచారణ జరపాలని, కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంతో పాటు ఆలయ ప్రాంగణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భక్తుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, అధికారిక కౌంటర్ల ద్వారా రశీదులతో కూడిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని కోరారు. ఆలయ సేవల ధరల పట్టికలను భక్తులకు కనిపించేలా బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని, అక్రమ వసూళ్లపై తీసుకున్న చర్యలను బహిరంగపర్చి భక్తుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆలయ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ సమస్యపై అత్యవసరంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని దండు వినోద్ ఆలయ అధికారులను కోరారు.

# కష్టాల్లో ఉన్న రాఘవపేట యువకుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

**మల్లాపూర్, జూన్ 27(జనంసాక్షి)**



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన చిట్యాల నాగరాజు ఉపాధి కోసం కొన్ని నెలల క్రితం బహ్రైన్ దేశానికి వెళ్లారు. అక్కడ పనిచేస్తున్న కంపెనీ నుంచి బయటకు రావడంతో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పని కోసం ప్రయత్నించినా అవకాశం దొరకక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న నాగరాజు విషయం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టికిరాగనే విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ రాఘవపేట బీఆర్ఎస్ నాయకులు నాగరాజుకు అండగా నిలిచి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వదేశానికి తిరిగి వచ్చేందుకు అవసరమైన దాదాపు ముప్పై (30)వేల విలువ గల విమాన టికెట్‌ను అందించారు. ఆపదలో ఆదుకున్నందుకు ఎమ్మెల్యే కి రాఘవపేట గ్రామ నాయకులకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ అమీన్, బిఆర్ ఎస్ వి నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు కుమార్ నాయకులు చిట్యాల నర్సయ్య, బైరి రాకేష్, దేవన్న, సోన్న మినయ్య, మద్దెల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# బర్దిపూర్ లో ఎస్ఐఆర్ సర్వేలో పాల్గొన్న సర్పంచ్ గోనె అమూల్య మహేష్

**బోధన్, జూన్ 27 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో శనివారం ఎస్ఐఆర్ సర్వేలో గోనె అమూల్య మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్ఐఆర్ సర్వేలో ప్రతీ ఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కును పొందాలన్నారు. ఓటరు వివరాలను పొందుపరచి బిఎల్ఓలకు అందించాలని సర్పంచ్ గోనె అమూల్య మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోనె అమూల్య మహేష్, బీఎల్వో భూమయ్య, బిజెపి బిఎల్ఎ పోచయ్య, ఉప సర్పంచ్ హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## వీబీ గ్రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి : జూలై 1న కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపు



**కరీంనగర్ టౌన్, జూన్ 27 ( జనంసాక్షి)**
గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే వీబీ గ్రామ్‌జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 1న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే భారీ ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త చట్టం అమలుతో గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు, అవసరమైన పనిముట్లు కల్పించకుండా రోజుకు రెండుసార్లు హాజరు నమోదు చేయాలని నిబంధనలు విధించడం కార్మికులకు ఇబ్బందిగా మారుతుందని పేర్కొన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి కేటాయించే నిధులను గణనీయంగా తగ్గించడం వల్ల గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు మరింత తగ్గిపోతాయని విమర్శించారు. గతంలో అమలులో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగిస్తూ, దాని సమర్థ అమలుకు కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్ల నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నామని, కరీంనగర్‌లో జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధి హామీ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ చట్టానికి కేటాయించే నిధులను క్రమంగా తగ్గిస్తూ వస్తోందని, ఇప్పుడు కొత్త వీబీ గ్రామ్‌జీ చట్టాన్ని తీసుకువచ్చి పేదలకు ఉన్న ఉపాధి భరోసాను పూర్తిగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఈ చట్టాన్ని జూలై 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించడం ఆందోళనకరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి, వీబీ గ్రామ్‌జీ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టమైన తీర్మానం చేయాలని సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం రద్దు చేస్తుంటే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉండటం విచారకరమని విమర్శించారు. ఈ చట్టం రద్దును అడ్డుకునేందుకు కాంగ్రెస్‌తో పాటు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాయకంటి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మాతంగి శంకర్, జిల్లా నాయకుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పై గ్రామస్తులకు అవగాహన ,పంపిణీ

**మల్లాపూర్,జూన్ 27(జనంసాక్షి)**
మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శనివారము ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు ఓటర్ పత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ఓటర్ పత్రాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని ఈ లక్ష్యంతో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైందని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఫారాలు అందిస్తామని వారి మీ ఇంట్లో ఉన్న ఓటర్ల వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోవడానికి ఒక వేదిక అని ఫామ్ వివరాలు రాసేటప్పుడు తప్పులు లేకుండా స్పష్టమైన అక్షరాలతో



వ్రాయాలని వారు సూచించారు వారి సందేహాలను నివృత్తి చేస్తామని పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పని చేస్తామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లావణ్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు కస్తూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### పోలియో రహిత సమాజ నిర్మాణానికి మనమందరం కలిసి కృషి చేద్దాం

### మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి

**మెట్ పల్లి,జూన్ 27(జనం సాక్షి )**
ఆదివారం రోజు నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం అత్యంత కీలకమని గతంలో పోలియో చుక్కలు వేసినా, పూర్తి




టీకాలు తీసుకున్నా కూడా ఈ ప్రత్యేక కార్యక్రమంలో మరోసారి పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరముందాన్నారు. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు పోలియో చుక్కలు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు బూత్‌లలో చుక్కలు వేయించిన అనంతరం, మిగిలిన రోజుల్లో ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన చిన్నారులను గుర్తించి చుక్కలు వేయనున్నట్లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు.

## ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌లో శిక్షణ పూర్తి చేసిన ఎస్ఆర్ఆర్ విద్యార్థులు

### ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో 'అన్న అక్క' ఇంటర్న్‌షిప్ & ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ విజయవంతంగా ముగింపు

**కరీంనగర్ టౌన్, జూన్ 27, ( జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అన్న అక్క మెంటార్‌షిప్' టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో నిర్వహించిన నాలుగు రోజుల ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. శిక్షణ చివరి రోజు బీఎస్సీ బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫిషరీస్, క్రాప్ ప్రొడక్షన్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఐదో సెమిస్టర్ విద్యార్థులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాధిపతి, నోడల్ అధికారి ఎం. ఆంజనేయులు, పి. శ్రీనివాస్, ఎం. కృష్ణవేణి, తేజస్విని తదితరులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్,



పైథాన్ ప్రోగ్రామింగ్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డునో బోర్డు, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌తో పాటు సాంకేతికతనుసురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల నోడల్ అధికారులు మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఐదో సెమిస్టర్ విద్యార్థులు జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మొత్తం 30 గంటలపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి. నితిన్, కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త హర్ జ్యోత్ కౌర్, అటానమస్ సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, శిక్షకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు, కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంపొందించేందుకు కళాశాల విద్యార్థులు కీలక పాత్ర పోషించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అంగన్వాడి, మహిళ సంఘం భవనాలకు భూమి పూజ చేసిన కేకే

**ముస్తాబాద్ జూన్ 27 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం గోపాల్ పల్లి గ్రామంలో అంగన్వాడి, మహిళ సంఘం భవనాలకు భూమి పూజ చేసిన సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మహిళలు చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోంది ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్న గత ప్రభుత్వం పాలకులు ఈ యొక్క గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు కనీసం గ్రామపంచాయతీ, గాని మహిళ భవనం గాని అంగన్వాడి కేంద్రం గానీ, సిసి రోడ్లు గాని ఏర్పాటు చేయక పోవడం గ్రామాన్ని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రతి గ్రామానికి మంచినీళ్లు అందిస్తుంది వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తుంది. ఇందిరమ్మ ఇల్లు కూడా అందిస్తుంది. రుణ మాఫీ కూడా పూర్తిగా అందించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత గురు బాబు, జిల్లా ఆత్మ చైర్మన్ కొండం రాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ఆత్మ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి, అరుట్ల మహేష్, ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, గోపాలపల్లి ఉప సర్పంచ్ , అంగన్వాడి టీచర్, పంచాయతీ కార్యదర్శి పంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.



# టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన మెట్ బార్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు



**మెట్ పల్లి, జూన్ 27(జనంసాక్షి)**

మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నీ మర్యాద పూర్వకంగా కలిసిన మెట్ పల్లి న్యాయవాదులు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సారెస్పి క్యాంపు కు సంబంధించిన భూమిని మెట్ పల్లి నూతన కోర్టు కు మంజూరు చేయించాలని సంబంధిత అధికారులు తో మాట్లాడాలని కోరడమైనది తెలిపారు. ఈ సందర్బంగా సుజిత్ రావు మాట్లాడుతూ ఈ విషయం గూర్చి ప్రభుత్వ దృష్టి కి తీసుకవెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపడం జరిగింది. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనా మెట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి నీ శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాం రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ చర్లపల్లి ఆనంద్ గౌడ్,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,ఓజ్జల శ్రీనివాస్,ఏలేటి మధుసూదన్,ఆకుల ప్రవీణ్,సత్యం,జెడి సుధాకర్, కాజీపేట స్రవంతి,మానస,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




# అంగనవాడి పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ

**రాయికల్ జనం సాక్షి :**

రాయికల్ మండలం లోని కొత్తపేట అంగన్వాడి 2 కేంద్రంలో శనివారం రోజున రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా జగిత్యాల ఐసిడిఎస్ సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ అంగన్వాడి విద్య పిల్లల పట్ల పునాదిగా ఉంటుందని, ప్రైవేట్ స్కూల్ల లో పిల్లలకు విద్య మెదడుపై భారం పడి పిల్లల ఎదుగుదలను అనుచుతుందని, ఆడుతూ పాడుతూ విద్య అంగన్వాడి లో అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఉప సర్పంచ్ తునికి రంజిత్, కార్యదర్శి రాజేష్, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, గోపాల్ రావు, ఉపాధ్యాయులు కృష్ణా హరి, అంగన్వాడీ టీచర్లు . అనురాధ,లలిత ఆయమ్మలు బుచ్చమ్మ, శంకరమ్మ, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

**చొప్పదండి, జూన్ 27 (జనం సాక్షి):**




నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడంతో పాటు ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆందోళన చెందవద్దని, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్ సూచించారు. శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,వారం రోజులు ఆలస్యంగా ఈనెల 6న రాష్ట్రాన్ని తాకిన రుతుపవనాలు సరిహద్దు దాటి చురుకుగా ముందుకు కదలకపోవడంతోపొలాలు ఎండి పోతున్నాయన్నారు. మృగశిర కార్తె ప్రవేశించి పదిరోజులు గడిచినా వర్షాలు కురవక 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని,ఇది రోహిణి కార్తె ఎండలను తలపిస్తోందన్నారు. ఈసారి ఎల్ నినో ప్రభావం బలంగా ఉండటంతో చొప్పదండి మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి వర్షాకాలం జిల్లాలో వేల ఎకరాల్లో వరి, వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని, ఈసారి కరువు సంకేతాలతో పంటల ప్రణాళిక మార్చాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చొప్పదండి మండల రైతన్నలు ఈసారి వరి స్థానంలో కంది, పెసర, మినుములు, సజ్జలు, రాగులు, నువ్వులు, జొన్నలు, వంటి చిరుధాన్యాలు సాగు చేయాలని కోరారు . రైతులను చైతన్యవంతం చేసేందుకు గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతామన్నారు. వాతావరణ అంచనాలను ఎప్పటికప్పుడు వివరిస్తామన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీఏసీఎస్‌లలో యూరియా అమ్మకాలు జరుపుతామని తెలిపారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ కేంద్ర, రాష్ట్ర పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్క్‌తో రైతులకు ఎలాంటి నష్టం జరుగదు

**ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి**

**సర్వేకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి**

**నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు ఇస్తాం**

**గ్రామసభలో రైతులు**





**ముత్తారం జూన్ 27(జనంసాక్షి)**

ఇండస్ట్రియల్ పార్క్‌తో రైతులకు ఎలాంటి నష్టం జరగదని ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు శనివారం దర్యాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 144,145 లో భూములు కోల్పోతున్న రైతుల తో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ రాపెల్లి రాజయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, "ఇండస్ట్రియల్ పార్క్ వల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయి. గ్రామం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధర కంటే అధిక పరిహారం, పునరావాస ప్యాకేజీ అందించేలా ఉన్నత అధికారాలకు నివేదిక పంపిస్తామని అన్నారు. గ్రామం లోని ఏ ఒక్క రైతువద్ద నుండి బలవంతంగా ఎవరి భూమిా తీసుకోమని. ముందు సర్వే పూర్తి చేసి రికార్డులు సరిచేయడం జరుగుతుందని రైతులకు వివరించారు. దీనిపై రైతులు స్పందిస్తూ, "మాకు మూడుతరాలుగా ఉన్న భూములు ఇవి. నష్టపరిహారం పూర్తిగా చెల్లిస్తేనే భూములు ఇస్తాం. ధర నిర్ణయించకుండా, మా అంగీకారం లేకుండా భూములు తీసుకుంటే మాకు దిక్కెవరు? రైతులకు న్యాయం చేయకుంటే పురుగుల మందు తాగి చస్తాం" అని ఆవేదనతో అధికారులకు విన్నవించుకున్నారు. గతంలో అభివృద్ధి పనులకోసం తీసుకున్న భూములకు పరిహారం సరిగా రాలేదు. ఈ సారి లిఖితపూర్వక హామీ ఇవ్వాలి. ఎకరాకు ఎంత, ఎప్పుడు ఇస్తారో స్పష్టత ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. తహశీల్దార్ స్పందిస్తూ, "సర్వే పూర్తయిన తర్వాత రాష్ట్ర, జిల్లా ఉన్నత ఆదేశాల పరిహారం చెల్లించాలని ఆదేశాలు జరిచేస్తే స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ధరల కమిటీ వేస్తామని తెలిపారు. గ్రామసభలో రైతులందరి సమక్షంలోనే ధర నిర్ణయిస్తాం. ఒక్క రూపాయి కూడా తగ్గకుండా పరిహారం బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన తర్వాతే భూమి తీసుకుంటాం. ఎవరికీ అన్యాయం జరగనివ్వం" అని హామీ ఇచ్చారు. సర్వే కోసం రైతులు పట్టాదారులు సిద్ధంగా ఉండాలని, సరిహద్దులు చూపించాలని కోరారు. సోమవారం నుంచి సర్వే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్,రవికుమార్, రామగిరి ఎస్సై శ్రీనివాస్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్,బిఆర్ఎస్ నాయకులు తాత బాలయ్య,రామగాళ్ల మధుకర్, శేరు రమేష్, రైతులు తిత్తుల శ్రీనివాస్, జంగ స్వామి,నరేష్,కందుకూరి రాజేశం,చంద రవి, సల్ల సతీష్, కిష్టాయ్య తోపాటు రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ సైన్స్ వింగ్ అడ్మిషన్లు ప్రారంభించాలి

**చొప్పదండి ,జూన్ 22 (జనంసాక్షి):**

చొప్పదండి పట్టణ సమీపం లోని కొలిమికుంట గురుకుల పాఠశాలలో హాస్టల్ వసతి లేదనే కారణం తో నిలుపుదల చేసిన ఎంపీసీ, బైపీసీ సెక్షన్లలో అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని ఎంపీటీసీ ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. క్రితం సంవత్సరం కూడా హాస్టల్ వసతి లేదని అడ్మిషన్లు తీసుకోలేదని సంవత్సరం గడిచినప్పటికీ వసతి ఏర్పాటు చేయడం పై కానీ నూతన అడ్మిషన్లపై కానీ దృష్టి సారించిన నాథుడు లేడని ఆయన వాపోయారు. పాలకుల నిర్లక్ష్యం వలన 160 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని కరీంనగర్ జిల్లా కలెక్టర్ సత్వరం స్పందించి గురుకుల పాఠశాలలో ఇంటర్ సైన్స్ విభాగం అడ్మిషన్లు ప్రారంభించ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, దొంతి సారపు సంపత్ లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్‌కు శ్రీకారం

**అచీవర్స్ స్కూల్‌లో పోస్టర్ ఆవిష్కరణ**

**జూలై 13 వరకు ఎంట్రీలకు అవకాశం**




**కరీంనగర్ టౌన్, జూన్ 27, ( జనంసాక్షి)**

కరీంనగర్‌లోని అచీవర్స్ స్కూల్‌లో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137-ఏ, కరీంనగర్ మరియు వాసుదేవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న "అలయన్స్ గ్రీన్ అవార్డ్స్" పోస్టర్ డ్రాయింగ్ పోటీ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఏడాది "ప్రకృతి ప్రేరణ ? మన భవిష్యత్తు కోసం వాతావరణం" అనే అంశంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారు. 4?8 సంవత్సరాల విద్యార్థులకు ఒక విభాగం, 9?13 సంవత్సరాల విద్యార్థులకు మరో విభాగంగా పోటీ నిర్వహించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చు. విద్యార్థులు రూపొందించిన పోస్టర్లను జూలై 13లోపు అలయన్స్ జిల్లా గవర్నర్ కార్యాలయానికి పంపించాలని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన చిత్రాలను అంతర్జాతీయ స్థాయికి పంపించడంతో పాటు విజేతలకు రూ. 25 వేల, రూ. 15 వేల, రూ. 5 వేల నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతి ప్రసాదించిన గాలి, నీరు, చెట్లు, భూమి వంటి వనరులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పచ్చదనాన్ని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల చిత్రాలను అలయన్స్ ఇంటర్నేషనల్ మ్యాగజైన్‌లో ప్రచురిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ అవార్డ్స్ పోస్టర్‌ను అచీవర్స్ స్కూల్ చైర్మన్ చెరిమాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్‌తో పాటు పలువురు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన సుమారు 50 మంది విద్యార్థులకు ప్రశంసా సర్టిఫికెట్లు అందజేశారు.